

## గోరటి వెంకన్నను సత్కరించిన వద్దిరాజు

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 18, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## యువతా మేలుకో...

# రాజకీయాన్ని ఏలుకో..

- అసమర్థ, అవినీతి పాలనను అంటగట్టాలంటే రాజకీయాల్లోకి యువత రావాల్సిందే..
- ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఎలక్షన్‌కు ఆరునెలల ముందు గానీ నోటిఫికేషన్ వేయాలని గుర్తుకు రాదా...?
- పింక్ కలర్ చొక్కా తొడుక్కున్న వారికి విద్యాసంస్థల్లో అందలం
- మల్లా రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి, వరదా రెడ్డి విద్యాసంస్థలను యూనివర్సిటీలను చేసి కోట్లు కట్టబెడుతున్న ఘనత కేసీఆర్‌దే..
- రాజకీయాల్లో యువత పాత్ర క్రియాశీలకం.. అందుకే ఆహ్వానిస్తున్న: పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్ బ్యూరో,
కెరటం న్యూస్

యువతా మేలుకో... రాజకీ యాన్ని ఏలుకో అని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఓ యువతా మేలుకో అనే పేరుతో మారబోయిన రఘునాథ్ యాదవ్ అధ్వర్యంలో హైదరాబాద్ కూకట్ పల్లి లోని శ్రీ గోదా కృష్ణా ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడారు. తెలంగాణ వస్తే నిధులు వస్తాయని... నియా మాకాలు జరుగుతాయని ఇంకా అనేక రకాలుగా తెలంగాణ అభివృద్ధి జరిగి ప్రతి పేదవాడి కలలు ఎవైతే ఉన్నాయో అవన్నీ సాకారం అవుతాయని భావించి అనేకమంది యోధనయోధులు... కవులు... నాయకులు... విద్యావేత్తలు... ఉద్యోగులు.... అన్ని కులాల వారు... అన్ని మతాల వారు... అన్ని పార్టీల వారు... అన్ని ప్రాంతాల వారితో పాటు ప్రత్యేకంగా యూనివర్సిటీ విద్యార్థులు తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించి తెచ్చుకుంటే ఇప్పుడు ఆ కలలన్ని కల్లాలుగానే మిగిలిపోయాయని... ఇదంతా సీఎం కేసీఆర్ పుణ్యమేనని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది బలిదానాలతో వచ్చిన తెలంగాణ ఫలాలను అర్హులకు దక్కకుండా చేసే ప్రయత్నం కల్వకుంట్ల కుటుంబం చేస్తుందని విమర్శించారు. పింక్ చొక్కా తొడుక్కున్న వారిని విద్యాసంస్థల్లో అందలం ఎక్కించారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలను గంగలో కలిపి వారి పార్టీలో ఉన్న మల్లా రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి, వరదా రెడ్డిలు సహా అనేక మంది ప్రయివేటు విద్యాసంస్థలను ప్రయివేటు యూనివర్సిటీలు గా చేసి పేదవాడి కలాలను తుంగలోకి తొక్కారని విమర్శించారు. యూనివర్సిటీల ద్వారా వారు వేల కోట్ల రూపాయాలు దండుకుంటున్నారని ఆరోపించారు. యువతను మభ్య పెట్టి తెలంగాణ ఉద్యమంలో వారిని వినియోగించుకుని వారికి శఠగోపం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షా 70 వేల ఉద్యోగాల ఖాళీల సంగతి ఏంటి అన్ని ప్రశ్నించారు. ఎలక్షన్ కు ఆరునెలల ముందుగాని నోటిఫికేషన్ వేయాలని గుర్తుకు రాదా..? కేసీఆర్ అంటూ ఘాటూ విమర్శలు చేశారు. టీఎస్‌పీఎస్‌సి పేపర్ లీకేజీలో వారి కేబినెట్ కు చెందిన నేతలే ఉన్నప్పటికి వారిపై చర్యలు శూన్యం అన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలనే చిత్తశుద్ది లేని కేసీఆర్ కు సరైన బుద్ధి చెప్పాలంటే రాబోవు రోజుల్లో రాజకీయాలను శాసించటానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువతా అంతా రాజకీయాల్లోకి రావాలని ఈ అసమర్థ, అవినీతి పారద్రోలాలని ఈ సందర్భంగా పొంగులేటి పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సభా ప్రాంగాణానికి విచ్చేస్తున్న పొంగులేటికి యువత ఘన స్వాగతం పలికి భారీ గజమాల తో సత్కరించింది.



## గోగినేని జయలక్ష్మి మరణం

# బాధాకరం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- నేడు జయలక్ష్మి సంతాప సభ

3వ పేజీలో..

## తెలంగాణ యువ శక్తిని

# మేల్కొల్పడమే లక్ష్యం

- జూన్ 2న రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలు
- రిజిస్ట్రేషన్ కు ఆఖరు తేదీ జూన్ 1
- విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ శక్తిని మేల్కొల్పడమే లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేఖరుల సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... 8వ తారీఖున హైదరాబాద్ సరూర్ నగర్ నిరుద్యోగ నిరసన సభలో ప్రియాంక గాంధీ ప్రకటించిన సంచలనాత్మకమైన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు. అందులో భాగంగా జూన్ 2వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీ నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. అందుకుగాను ఔత్సాహికులు, ఆశక్తి గల యువత 7661899899 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఆన్లైన్ పరీక్షకు జూన్ 1వ తారీకు వరకు అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

నిరుద్యోగ యువత, ఆసక్తి గల 16 నుండి 35 ఏండ్ల లోపు ఉన్న అభ్యర్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకొని క్విజ్ పోటీలో పాల్గొనాలని కోరారు. ప్రతి నియోజకవర్గ వ్యాప్తంగా విజేతలకు మొదటి మూడు బహుమతులు 1)ల్యాప్ టాప్ 2)స్మార్ట్ ఫోన్ 3)ట్యాబ్ లెట్ లతో పాటు 40 ప్రోత్సాహక బహుమతులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లోని ఒక మహిళా టాపర్ కు ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సీఎం కప్ పోటీలు

## పీఈటీ రంజాన్ కు ఘన సత్కారం...

కొణిజర్ల, కెరటం న్యూస్

మండల ప్రజా పరిషత్ కొణిజర్ల మండల క్రీడా కమిటీ ఆధ్వర్యంలో 15వ తేదీ నుండి 16 తేదీల్లో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో కబడ్డీ 12 జట్లు వాలీబాల్ 8 జట్లు కోకో నాలుగు జట్లు పాల్గొనగా వీరిలో పురుషులు కబడ్డీ జట్టు విన్నర్ గా కొణిజర్ల, రన్నర్ గుబగుర్తి, కోకో విన్నర్ పెద్దగోపతి రన్నర్ కొణిజర్ల, వాలీబాల్ విన్నర్ కొణిజర్ల రన్నర్ తనికెళ్ల జట్లు విజయం సాధించాయి అలాగే అథ్లెటిక్స్ లో 20 మంది పాల్గొనగా 100 మీటర్ల పరుగు పందెంలో ఎస్కే లాల్ బాషా ఫస్ట్ ప్లేస్, లాలపురం, ప్రేమ్ సాగర్ సెకండ్ ప్లేస్ పెద్దగోపతి ఎన్ వంశీ థర్డ్ ప్లేస్ పెద్దగోపతి విజయం సాధించారు అలాగే 400 మీటర్ల పరుగు పందెంలో వై వెంకటకృష్ణ ఫస్ట్ ప్లేస్ కొణిజర్ల, ప్రేమ్ సాగర్ సెకండ్ ప్లేస్ పెద్దగోపతి ఎన్ వంశీ థర్డ్ ప్లేస్ పెద్దగోపతి విజయాలు సాధించారు అలాగే నిర్వహణలో భాగంగా ఎంపీపీ మధు ఎమ్మార్వో సైదయ్య ఎంపీడీవో రమాదేవి ఎస్సై శంకర్ ఈఓఆర్ డీ ప్రభాకర్ రెడ్డి, వ్యాయామ



ఉపాధ్యాయులు శ్రీ షేక్ రంజాన్ శంకర్, సక్రం, రవి, నరేష్, కృష్ణ, మహేష్, అరుణ్ భాష, రామారావు, మారతమ్మ, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ సైదయ్య గారు మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ కార్మికులు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ,క్రీడాకారులు క్రీడాభిమానులుపాల్గొని సీఎం కప్ క్రీడా పోటీల్ని విజయవంతం చేసినారు. బహుమతుల ప్రధానోత్సవం 17వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపిడిఓ ఆఫీస్ లో నిర్వహించనైనది సీఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేసినందుకు గాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గోపతి వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్ ని మండల ఎంపిపి మధు ఎమ్మార్వో సైదయ్య ఎంపీడీవో రమాదేవి ఎస్సై శంకర్ ఈ ఓ ఆర్ డి ప్రభాకర్ రెడ్డి సన్మానించనైనది.

# సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడుదల

### ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు, కెరటం న్యూస్



సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ పలు మార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసిన సందర్భంగా వినతి పత్రాలను సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య అందజేయగా సత్తుపల్లి నియోజకవర్గంలో సిసి రోడ్లు, ఇతరత్రా ప్రజా అవసర అభివృద్ధి పనులకు 50 కోట్ల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులను, పెనుబల్లి మండల కేంద్రంలో షాదీ ఖానా నిర్మాణానికి 75 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోలను విడుదల చేసింది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల్ని ఇబ్బంది పెట్టకండి: దొండపాటి

కొణిజర్ల, కెరటం న్యూస్

రైతుల ఇబ్బంది పెట్టకుండా మొక్కజొన్న పంట వరి పంట కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు బుధవారం కొనిజర్ల కోపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద రైతుల ధర్మాన పాల్గొ ని మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో సకాలంలో బస్తాలు లేక ట్రాన్స్పోర్ట్ అందుబాటు లేక కొనుగోలు నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఎండలో తిపటం చాలా బాధాకరమైన వారు పేర్కొన్నారు కావలసిన బస్తాలు ను జిల్లా అధికార యంత్రాలను తక్షణమే సమకూర్చాలని వారు జిల్లా అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింత నిప్పు చలపతి తోటపల్లి సీతారాములు తాత సుధాకర్ ఆడప భాస్కరరావు కొమ్మినేని నరసింహారావు రైతులు పాల్గొన్నారు.

# గోగినేని జయలక్ష్మి మరణం బాధాకరం



### -తమ్మినేని

### -నేడు జయలక్ష్మి సంతాప సభ

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మండలంలోని నాయుడు పేట గ్రామానికి చెందిన యుటిఎఫ్ సీనియర్ నాయకులు గోగినేని సత్యనారాయణ సతీమణి జయలక్ష్మి ఇటీవల మృతి చెందారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం జయలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు. జయలక్ష్మి మరణం చాలా బాధాకరమన్నారు. సత్యనారాయణ కుటుంబంతో తనకున్న మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు కేవీ నవీన్, స్థానిక నాయకులు నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాదరావు, మోరబోయిన పుల్లయ్య పాల్గొన్నారు.

**నేడు సంతాప సభ**

జయలక్ష్మి సంతాప సభను నాయుడు పేట గ్రామంలో నేడు (గురువారం)ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఎం నాయకులు నందిగామ కృష్ణ తెలిపారు. ఈ సంతాప సభకు సత్యనారాయణ బంధుమిత్రులు, సీపీఎం పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు, నాయుడు పేట, జలగం నగర్ సీపీఎం శాఖ సభ్యులు, సానుభూతి పరులు హాజరవుతారని తెలిపారు.

# బైకు అదుపుతప్పి ఒక వ్యక్తి మృతి

కల్లూరు, కెరటం న్యూస్



కల్లూరు మండల పరిధిలోని బోడిమేల్ల గ్రామంలో రైస్ మిల్లు సమీపంలో బైకు అదుపు తప్పి ప్రమాదవశాత్తు ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఢీకొని నందిగం కనకాచారి( 28) మృతి చెందాడు. సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై రఘు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు వి ఎం బంజర వాసిగా గుర్తించారు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు పాల్వంచ హోటల్లో పనిచేస్తాడు. పాల్వంచ నుంచి ఎర్రబోయినపల్లి తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలిపారు. మృతుని బాడీని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

### పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

### -మల్లు నందిని విక్రమార్క



మధిర, కెరటం న్యూస్

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 9. 5 జిపితో మాటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మైలవరపు సతీష్–నాగలక్ష్మి కుమారుడు మైలవరపు సాయి వినయ్ ని వారి స్వగృహం నందు తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్షనేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శాలువా కప్పి సన్మానించారు. ప్రతిభ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఈ సందర్భంగా నందిని విక్రమార్క అన్నారు.

# మాజీమంత్రి సంభాని ని కలిసి, ఆశీస్సులు పొందిన డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పిసిసి సూచన మేరకు ఏఐసిసి ద్వారా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షునిగా వరుసగా రెండవసారి నియమితులైన సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కల్లూరు మండలంలోని రామకృష్ణాపురంలో మాజీమంత్రి, టీ పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ని వారి క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కలయికలో సంభాని గారు, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, శుభాకాంక్షలు తెలుపగా మాజీమంత్రి సంభాని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి, రానున్న ఎన్నికల్లో గెలిచేందుకు నాయకులు, కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి కృషిచేయాలని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, స్టేట్ Sc Dpt కన్వీనర్ కొండూరు కిరణ్ శాలువాతో సన్మానించగా ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి సంతోష్, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బచ్చలకురి



నాగరాజు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాసరెడ్డి, మండల బీసీ అధ్యక్షుడు గుండ్ల పుల్లారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగపోగు కృష్ణ, తోట జనార్ధన్, పోతురాజు నరేంద్ర, బొడ్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ మాఫియా గ్రూపులను అరికట్టాలి

**షేక్. బషీరుద్దీన్**
**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సమావేశాలు ఈనెల 26 27 28 తారీకుల్లో హైదరాబాద్ నగరంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నట్లు, ఆల్ ఇండియా కమిటీ సమావేశం సందర్భంగా 26వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ సెమినార్ ను ఏర్పాటు చేసినట్లు, ఈ నేషనల్ సెమినార్ కు యువతి యువకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా షేక్ బషరుద్దీన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య బాగా ఉందని, బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత ఆ సమస్య ఇంకా పెరిగి పెద్దదైందని, దేశవ్యాప్తంగా నిరుద్యోగులను బిజెపి మోసం చేసిందని నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలు ఏం చేయాలి అనే అంశంతో ఈ నేషనల్ సెమినార్ ఏర్పాటు చేసినట్లు ఈ సెమినార్ను జయప్రదం చేయాలని అని పిలుపునిచ్చారు.



**ఐపీఎల్ బెట్టింగ్ అరికట్టాలి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ మ్యాచుల సందర్భంగా బెట్టింగ్ మాఫియా పెరిగిపోయిందని దీనివలన అనేకమంది యువకులు నష్టపోతున్నారని ఈ బెట్టింగ్ మాఫియాలో వెంటనే అరికట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వేసవికాలం సందర్భంగా ప్రభుత్వం అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేయాలి. వేసవి కాలం కావడంతో ఉష్ణోగ్రత బాగా పెరిగిందని ఈ వేడికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా చిన్నపిల్లలు ముసలి వాళ్లు ఎండలకు తట్టుకోలేకపోతున్నారని అందుకే ప్రభుత్వాలు ప్రజల రక్షణ కోసం ప్రత్యామ్నాయ,ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాలను అధికారులు కోరారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, చింతల రమేష్, శీలం వీరబాబు, భూక్య ఉపేందర్ నాయక్,కూరపాటి శ్రీను, కొంగర నవీన్,కనపర్తి గిరి,రావులపాటి నాగరాజు, రామిశెట్టి సురేష్, పొన్న మురళి, యాట రాజేష్, మాచర్ల రాజశేఖర్,గడ్డం విజయ్,శభాష్ రెడ్డి,సునీల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సుప్రసిద్ధ కవి,ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను సత్కరించిన ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్, కెరటం న్యూస్**

సుప్రసిద్ధ కవి, ప్రజా కవి, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్నను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాలువాతో సత్కరించారు. వెంకన్న బుధవారం సాయంత్రం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసానికి మొట్టమొదటి సారి విచ్చేసిన సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆయన్ను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంటి క్రాంతి కిరణ్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# ప్రతి నిరుద్యోగ యువత రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ లో రిజిస్టర్ చేసుకోవాలి

**- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సంజీవరెడ్డి భవన్ లోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు జూన్ 1 వరకు అవకాశం ఉంది అని అన్నారు. జూన్ రెండో తేదీన ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్ర, భారత దేశ చరిత్ర, రాజ్యాంగం తదితర అంశాలపై క్విజ్ కాంపిటీషన్ ఉంటుంది అని అన్నారు. నిరుద్యోగ యువత తక్షణమే నిరుద్యోగ యువత 7661899899 మిస్డ్ కాల్ ఇస్తే లింక్ వస్తుంది అని తద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. ఈ క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొన్న వారికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక ప్రత్యేక బహుమతి క్రింద ఒక గ్రాడ్యుయేట్ మహిళకు ఈ బైక్ ఇస్తామని అలాగే మొదటి బహుమతి ల్యాప్ ట్యాప్ రెండోవ బహుమతి స్మార్ట్ ఫోన్ మూడో బహుమతి ట్యాబ్ అలాగే 10 స్మార్ట్ వాచ్ లు, 10 పవర్ బ్యాక్ లు ,10 ఇయర్ బర్డ్స్ ఇలా మొత్తం 5360. బహుమతులు అందజేయడం జరుగుతుంది అని అన్నారు.



# జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం నేడు మహాధర్నా

**జయప్రదం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు**
**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని యూనియన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి సరిగ్గా 5 నెలలు అవుతున్నా నేటి వం- కు దానిని నెరవేర్చకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ముందుండి పోరాడిన వారిలో జర్నలిస్టుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. గతంలో కొన్ని ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చాయని... పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లయినా వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. కనీసం ఇళ్ల స్థలాలు ఇచ్చైనా రాష్ట్ర ఆవిర్భావం కోసం జర్నలిస్టులు పోరాడిన సార్థకత చేకూర్చాలన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో రకరకాల కారణాలు చూపుతూ కాలయాపన చేస్తూ వచ్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు వెలవడిన నేపథ్యంలో ఇకనైనా స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తామేమీ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడం కోసమే ఈ మహాధర్నాను చేపట్టినట్లు తెలిపారు. పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నాను విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సాతుపాటి రామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు కె. శివారెడ్డి, ధనాలకోట రవికుమార్, ఇ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన గన్నీ సంచులు సకాలంలో సరఫరా చేయాలి



**మొక్కజొన్న కొనుగోలు నిబంధనలు సడలించాలి**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
**రైతులు ధర్నా**
**కొణిజర్ల, కెరటం న్యూస్**

మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కు అవసరమైన గన్నీ సంచులు రైతులకు అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రము లో గోపవరం సోసైటి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కు అవసరమైన గన్నీ సంచులు సకాలంలో సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, మొక్కజొన్న రైతులనుంచి ఎకరాకు 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం, కౌలు రైతులు నుంచి మొక్కజొన్న కొనుగోలు కు ప్రభుత్వం నిరాకరణ, ఆన్లైన్ నమోదు లేదని కారణం చూపుతు మొక్కజొన్న పండించిన రైతులు తీవ్ర ఇక్కట్లు కు ప్రభుత్వం గురి చేస్తోంది అని నిబంధనలు సడలించి రైతులు నుంచి మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, సమస్యలు పై అదనపు కలెక్టర్ మధుసూదనరావు గారి తో ఫోన్ లో రైతులు ఇబ్బందులు రాంబాబు వివరించారు స్పందించిన అదనపు కలెక్టర్ అవసరమైన గన్నీ సంచులు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, మాజీ సోసైటి చైర్మన్ చింతనిపు చలపతిరావు, టిడిపి మండల అధ్యక్షులు తాతా సుధాకర్, రాచబంట్టి బద్రిన్న, తదితరులు పాల్గొన్నారు

**తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీక్ అన్సారి నీ కలిసిన ఆల్ మేవా రాష్ట్ర శాఖ**
**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్గా నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ తారీక్ అన్సారి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు మహమ్మద్ అదిల్ షరీఫ్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ



నిబద్ధతతో పనిచేసి మైనార్టీల మనసుతో పాటు ముఖ్యమంత్రి గారి పేరు ప్రతిష్టల్ని కాపాడాలని చైర్మన్ కి తెలియజేయడం జరిగింది . చైర్మన్ ను అభినందించిన వారిలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ అలీ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం ఏ హబీబ్ కార్యదర్శి సయ్యద్ అహ్మద్ ఉన్నారు.

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాటమే

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధిర ఇంచార్జ్ పాలడుగు భాస్కర్**
**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



మడిపల్లి లోని జోనల్ సమావేశంలో సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధిర ఇంచార్జ్ పాలడుగు భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మతోన్మాదానికి తూట్లు పడే రోజులు ఆరంభమయ్యాయని, కర్ణాటకలో మతోన్మాద బిజెపిని చిత్తు చిత్తుగా ప్రజలు ఓడించి కాంగ్రెస్ కి పట్టం కట్టారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా కూడా మతోన్మాద బీజేపీని ప్రజలు తరిమి తరిమి కొట్టాలని, రానున్న రోజుల్లో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు ఇవ్వాలని పోరాటం చేస్తామని, మధిర నియోజకవర్గంలోని ఇప్పటికీ కూడా చాలామంది ఇల్లు లేకుండా ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కలిసి ఉండాల్సిన పరిస్థితి ఉందని.. ఈ పరిస్థితి పోవాలంటే మధిర నియోజకవర్గం మొత్తం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాలని దీనిపై వచ్చే నెలలో సిపిఎం పార్టీగా పోరాటానికి సిద్ధమవుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర టౌన్ కమిటీ సభ్యులు తేలపోలు రాధాకృష్ణ, మధిర టౌన్ కార్యదర్శి ఫణింద్ర కుమారి, మధిర టౌన్ నాయకులు విల్సన్, మడిపల్లి శాఖ కార్యదర్శి నాగేశ్వరరావు, పుచ్చకాయల కిషోర్, సాగి వెంకట్రావమ్మ, కృష్ణవేణి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత ఆదివాసి సదస్సును జయప్రదం చేయండి



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

అఖిలభారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అఖిలభారత ఆదివాసి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం డాబా గార్డెన్ లో ఈనెల 21న అఖిలభారత ఆదివాసి సదస్సును జయప్రదం చేయాలని ఈరోజు సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీలో ప్రచారం నిర్వహించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వై ప్రకాష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న దేశ జనాభాలో 9% జనాభా కలిగివున్న ఆదివాసీల జీవన స్థితిగతులలో అభివృద్ధిలో ఎలాంటి మార్పు రాలేదని పేదరికం నిరుద్యోగం నిరక్షరాస్యత నాగరికత వారి గ్రామాలకు ఎలాంటి రహదారి రవాణా విద్యుత్ విద్య ఉద్యోగాలు ఆరోగ్య మంచినీరువసతి లేక రకరకాల పద్ధతిలో తరతరాలుగా అమాయక ఆదివాసి జాతులు ఉప కులాలు దోపిడీకి గురి అయ్యి కొండకోనల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో తీవ్ర దుర్భర జీవితాలు కొనసాగిస్తున్నారని రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్ చట్టపరమైన హక్కులు పథకాలు కల్పించినప్పటికీ వాటిని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వందల సంవత్సరాల నుండి ఆదివాసి స్వయంపాలన కోసం గోండు రాజ్యాల స్థాపన కోసం స్వతంత్ర పోరాటం కంటే ముందు నుండే అనేకమంది ఆదివాసి గోండు వీరులు వీరవనితలు బిరసముండా సమ్మక్క సారక్క అల్లూరి సీతారామరాజు జల్ జంగిల్ జమీన్ నినాదంతో కొమరం భీమ్ సోయం గంగులు కొమరన్న మంగన్న ద్వారా బంధాల చంద్రయ్య శ్రీకాకుళ ఉద్యమంలో అమరులైన సుబ్బారావు ప్రాణగ్రహి ఆదిభట్ల కైలాసం వెంకటాపు సత్యం ఆదిభట్ల కైలాసం తామాడ గణపతి బందగి శాంతక్క గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమంలో కోటన్న బాటన్న లింగన్న ధర్మన్న పాపన్న వేలాదిమంది అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న 1/70 యాక్ట్ 2006 ఆర్టీవో హక్కుల చట్టం పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ 2022 నూతన అటవీ సంరక్షణ నియమావళి పేరుతో కొత్త చట్టాలను తీసుకువచ్చి నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల అస్తిత్వాన్ని ప్రమాదంలో నెట్టివేయ చూస్తున్నారని వారికి రాజ్యాంగం కల్పించిన చట్టాలను హక్కులను లేకుండా చేయటానికి కొత్త కొత్త చట్టాలను రూపొందిస్తున్నారని పూర్తిగా అడవులను అన్ని రకాల భూములను అందులోని వివిధ రకాల ఖనిజ సంపదలను బహుళజాతి కంపెనీలకు ప్రైవేటు వ్యక్తులకు ఆధాని అంబానీలకు తాకట్టుపెట్టి చూస్తున్నారని ఇప్పటికే దేశంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ పరిశ్రమలను రైల్వే విశాఖ విమానయానం బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి ఓడరేవులు సింగరేణి వందలాది పరిశ్రమలను ప్రైవేటు కంపెనీలకు అమ్మివేసినారని తిరిగి ఆదివాసుల జీవనంపై వారి ఉనికి వారి ఉనికినే లేకుండా ప్రమాదంలో నెట్టివేసే విధంగా చట్టాలను రూపొందిస్తున్నారని ఇలాంటి పరిస్థితిలో వారికి మనమందరం అండగా ఉండి వారి న్యాయమైన పోరాటాలను బలపరుస్తూ ఈనెల 21న విశాఖలో జరుగు అఖిలభారత ఆదివాసి సదస్సును ఆదివాసీలు వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు అలం చంద్రయ్య అలం గురవయ్య బాలరాజు నాగేశ్వరరావు కోటక్క నాగేశ్వరరావు అలం సుగుణ మంగమ్మ అలం రాంబాబు వెంకన్న పుల్లారెడ్డి సంపత్ సమ్మయ్య బైరుమల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా టీఎన్జీఓస్ సభ్యత్వ నమోదు షురూ...

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అఫ్జల్ హసన్, ఆర్.వి. ఎస్. సాగర్ ఆధ్వ ర్యంలో బుధవారం ఖమ్మం న్యూ కలెక్టరేట్ ఐడిఓసి లోని జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారం భించారు. ప్రతి ప్రాథమిక సభ్యులు విధిగా సభ్యత్వం తీసుకోవాలని అఫ్జల్ హసన్ కోరారు. అలాగే విధ్యా శాఖా లో చాల కాలంగా పెండింగ్ లో ఉన్న ఎమ్ డీ ఎమ్ ఏ . డి, సుపీరిటెండెంట్ పోస్టులు, మోడల్ స్కూల్ పోస్టులను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉద్యోగులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి. ఎస్. ప్రసాద్ రావు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ చుంచు వీరణరాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. మజీద్, వైస్ ప్రెసిడెంట్ కిరణ్, బుద్దా భాస్కర్, టౌన్ ప్రెసిడెంట్, సెక్రెటరీలు షేక్. నాగుల్ మీరా, కట్టా నవీన్, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షురాలు సాయి శిరిణ్మయి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, మల్లీశ్వరీ, డీఈవో ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. యూసుఫ్ అహ్మద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**డీఈవో ఫోరమ్ నూతన అధ్యక్షులుగా యూసుఫ్ అహ్మద్ నియామకం**

గతంలో డీఈవో ఫోరం అధ్యక్షులుగా ఉన్న జి. ఎస్. ప్రసాద్ రావు కు రాష్ట్ర కార్యదర్శి గా ఎంపిక కావడంతో, ఖాళీగా ఉన్న డీఈవో ఫోరమ్ అధ్యక్ష పదవి పోస్టు ను భర్తీ చేస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్. అఫ్జల్ హసన్, ఆర్. వి. ఎస్. సాగర్ లు ఎండీ. యూసుఫ్ అహ్మద్ ను ఏకగ్రీవంగా నియమించారు. యూసుఫ్ అహ్మద్ నియామకం పట్ల తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. అనంతరం యూసుఫ్ అహ్మద్ ను ఉద్యోగులు సన్మానించారు.

## ఐకేపీ వీఓఏ లకు సంఘీభావం తెలిపిన మల్లు నందిని



**ముదిగొండ, కెరటం న్యూస్**

ముదిగొండ మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏల డిమాండ్ ల సాధన కోసం ధర్నా చేస్తున్న వీఓఏలకు సంఘీభావం తెలిపిన నందినివిక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ప్రజలకు కానీ ఉద్యోగులకు కానీ ఏ సమస్య వచ్చిన రొడ్డు ఎక్కాల్సిన పరిస్థితిని మనం చూస్తున్నాం సరిగ్గా 2002 లో వీఏఓ లకు గ్రామ సంఘ పుస్తక నిర్వహణ పనులు అప్పగించి మరి ఈ రోజు మారుతున్నా టెక్నాలజీకి అనుగుణంగా ఆన్లైన్ వర్క్ లు చేపిస్తున్నారు, ప్రభుత్వ పథకాల అమలులో వీరిని భాగం చేస్తున్నారు, ఎన్నికల సమయం లో వీరితో పనులు చెపిస్తున్నారు కాబట్టి వీరిని సెర్ఫ్ ఉద్యోగులుగా గురించి కనీస వేతనం 26000/- ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంతే కాకుండా మహిళా సంఘాలకు మిగిలి వున్నా పావలా వడ్డీ లు ఇప్పించాలని డిమాండ్ చేశారు మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సుప్రీంకోర్టు నుంచి ఆర్డర్ తెచ్చి మరి అభయహస్తం లాంటి గొప్ప పథకాని తీసుకు వస్తే రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది మహిళలు సంవత్సరానికి 385 రూపాల చొప్పున కొన్ని సంవత్సరాల పాటు కట్టుకొని పెన్షన్లు కూడా పొందారు అని గుర్తు చేశారు కానీ ఈరోజు కేసీఆర్ దుర్మార్గ పాలన వచ్చిన తర్వాత పథకాన్ని రద్దుచేసి కనీసం వీళ్ల కట్టుకున్న డబ్బులు కూడా వెనక్కి ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారు అని అన్నారు, కాబట్టి ఈరోజు ఉద్యోగులంతా కూడా రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడింది. మా తరఫున మేము ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం కెసిఆర్ ఉద్యోగుల డిమాండ్లు తీర్చలేక పోతే గద్దె దిగిపోవాలి అని లేకపోతే మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు గారు బి బ్లాక్ కమిటీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు మైనార్టీ సెల్ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజ్గర్ ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పందిరి అంజయ్యగారు చెమ్మ సర్తి ఎల్లయ్య ముదిగొండ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి ముదిగొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ ముదిగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు ఐ ఎన్ టి యు సి ముదిగొండ మండల అధ్యక్షులు ఇసుకల రమేష్ ముదిగొండ మండల మాజీ సొసైటీ చైర్మన్ సామినేని శంబయ్య ముదిగొండ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలవల పుల్లారెడ్డి కోలేటి నాగేశ్వరరావు మందరపు ఉపేందర్ రావు ముదిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందరపు రంగయ్య బాబు అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టా బాబురామిరెడ్డి పండ్రేగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తినేని సత్యనారాయణ గారు మూడవ జోన్ ఇన్చార్జి పిల్లుట్ల రాఘవ ముదిగొండ మండల యువజన సంఘం నాయకులు చిన్న పంగు శివ ఎస్. కె నాగులు మీరా బీసీ సెల్ మండల నాయకులు మేగడ నాగేశ్వరావు ఎస్సీ నాయకులు ఉమ రావు ఎడవెల్లి గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు గారు తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండ మండలంలో పర్యటించిన నందిని విక్రమార్క



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

మొదటగా పండ్రేగుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ఈదర వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అనంతరం అదే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిలవ ఉన్న ధాన్యాన్ని గురించి అక్కడ రైతులని అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం మాదాపురం గ్రామంలో ఈరోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూరు వెంక రెడ్డి తండ్రి చిన్న కోటిరెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, బ్లాక్ కమిటీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మైనార్టీ సెల్ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజ్గర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు పందిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.